# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

- కరెంట్‌పై కాంగ్రెస్ పిచ్చి కూతలకు ఆగ్రహం
- 10 హెచ్‌పీ మోటర్లతో తడిసి మోపడే..
- పెద్ద మోటర్లతో ఆర్థిక కష్టాలే అంటూ ఆందోళన
- ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెబుతామంటున్న

# మూడు గంటలైతే.. బతుకుడెట్లా..



## మళ్లీ మా బతుకులు మొదటికే..



నాకు 5ఎకరాల వ్యవసాయ పొలం ఉంది. ఎప్పుడో ఒక్కప్పుడు వర్షాకాలం తప్ప పంటలు వేసే వాళ్లం కాదు. గతంలో కొద్దిపాటి కరెంట్‌తో చాలీచాలని నీళ్లతో పొలం పారేది. కరెంట్ ఎప్పుడూ వచ్చేదో, పాయేదో తెలియని పరిస్థితి ఉండేది. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత మాకు 24 గంటల కరెంట్ వస్తుంది. అటోమెటిక్ స్టార్టర్లు పెట్టుకొని హాయిగా వ్యవసాయం చేసుకుంటున్నాం. ఇప్పుడూ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వచ్చి రైతులకు 3 గంటల కరెంటు చాలు అంటున్నాడు. 3గంటలతో 5ఎకరాలు ఎలా పారతయా.. మళ్లీ మా బతుకులు మొదటికొచ్చిన్నట్లే. నిరంతరం కరెంట్ అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వమే మాకు రావాలి. కాంగ్రెస్ వస్తే రైతుల జీవితాలు దుర్భరంగా మారుతాయి. మాలాంటి రైతులకు సీఎం మంచి పనులు చేస్తున్నాడు. మళ్లీ కేసీఆర్ సార్‌రే వస్తే మా బతుకులు బాగుపడుతాయి.

**-కాకురాల ప్రతాప్‌రెడ్డి, రైతు, మర్రిపల్లి, చారకొండ మండలం**

## 10 హెచ్‌పీ మోటర్ కాంగ్రెసోళ్లు కొనిస్తారా..



రేవంత్‌రెడ్డి వ్యవసాయం కోసం రైతులు 10హెచ్‌పీ మోటరు పెట్టుకోవాలని చెప్పడంతోనే తెలుస్తుంది ఆయనకు వ్యవసాయంపై గింత కూడా అవగాహన లేదని. రైతులు అంటేనే నిరుపేదలుగా ఉంటారు. వారు 10హెచ్‌పీ మోటరు కొనాలంటే దాదాపు లక్ష రుపాయల వరకు ఖర్చు వస్తుంది. అంత భారం ఒక రైతు భరించలేడు. ఈ పైసలు కాంగెసోళ్లు రేవంత్‌రెడ్డి కొనిస్తాడా, ఆ కాంగ్రెస్ పార్టీ వచ్చేది లేదు సచ్చేది లేదు ఆ పార్టీ నాయకులు ఏం మాట్లాడుతారో వాళ్లకే తెలువదు. 3 గంటల కరెంట్ ఇచ్చాక రైతులందరు 10 హెచ్‌పీ మోటర్లు వాడితే ట్రాన్సార్మర్లు పెలిపోయే ప్రమాదం ఉంటుంది. ఇప్పడు మేము 3 హెచ్‌పీ మోటర్‌తో నీళ్లు పెట్టుకుంటున్నా, 24 గంటల కరెంట్ ఉంటుంది. ఎప్పుడంటే అప్పుడు పోయి స్వీచ్ ఒత్తి వస్తున్న. ఏ ఇబ్బంది లేకుండా వ్యవసాయం చేసుకుంటున్నాం. కాంగ్రెస్ పాలనలో ఆనాడు రైతులను పెట్టిన భాధలు ఇంకా ఎవరూ మర్చిపోలేదు. మాకు ఇప్పుడున్న 24 గంటల కరెంటే కావాలి. మా కోసం ఇంత చేస్తున్న సీఎం కేసీఆర్ వెంటే మెముంటాం.

**- తోట బుచ్చయ్య, రైతు, ఆమనగల్లు**

## మూడు గంటల కరెంట్ ఎట్లా సరిపోతుంది ?

తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల కరెంట్‌తో సంతోషంగా ఉన్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇస్తామంటున్న మూడు గంటల కరెంట్‌తో పొలానికి నీరే సక్రమంగా పారదు. కాంగ్రెస్ నాయకులు వ్యవసాయం గురించి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. మూడు గంటల కరెంట్‌తో పంటలకు నీరందక ఎండిపోతాయి. కాంగ్రెస్‌ను నమ్మితే వ్యవసాయం పూర్తిగా ఆగమైతది. రైతులు 10 హెచ్‌పీ వాడమని చెబుతున్న కాంగ్రెస్ నాయకులు ఎప్పుడైన వ్యవసాయం చేశారా ? 10 హెచ్‌పీ మోటర్ వాడే ఆర్థిక స్థోమత రైతులకు ఉండదు, ఆ మోటర్‌తో బోర్లల్లో నీళ్లు అన్ని అయిపోతాయి. 10 హెచ్‌పీ లాభం కన్న రిపేర్లే ఎక్కువ. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోసం పడ్డ కష్టాలు అన్నిఇన్ని కావు. కాంగ్రెస్‌ను రైతులు నమ్మే రోజులు పోయాయి. రైతులను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వమే మళ్లీ రావాలి.

**- నేనావత్ పాండునాయక్, కడ్తాల్ మండలం**



## కాంగ్రెస్‌తో కరెంట్ కష్టాలు తప్పవు



బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇవ్వడంతోనే సేద్యం చేయడం సాధ్యమవుతుంది. కాంగ్రెస్ మాటలు నమ్మే పరిస్థితి లేదు. నాకు 9 ఎకరాల వ్యవసాయ పొలం ఉంది. వాటిలో నాలుగు బోర్లు వేశాను. నాలుగు బోర్లలో ఉన్న తక్కువ నీటితో కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయం చేయలేక హైదరాబాద్ వలస వెళ్లాను. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత 24గంటల కరెంట్ ఇవ్వడంతో నాలుగు బోర్లతో ఓ బావి ఏర్పాటు చేసి వాటిలో నీటిని నింపుతున్నాను. దీంతో 8 ఎకరాల్లో వేరుశనగ పంట, ఎకర పొలంలో కాకర తోట సాగు చేశాను. ఇప్పటికి ఎకర కాకర తోటతో రూ.80 వేలు ఆదాయం పొందాను. కాంగ్రెస్ అంటున్న 3గంటల కరెంటు వల్ల వ్యవసాయం చేయలేక అడుక్కుతినే పరిస్థితి వస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన 24 గంటల కరెంటు పుణ్యమాని నేనే కాదు చుట్టు పక్కల ఎంతో మంది రైతులు వ్యవసాయ బోర్లలో తక్కువ నీరు ఉన్నప్పట్టికీ వ్యవసాయం చేస్తూ ఎంతో సంతోషంగా ఉన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలు తప్పవు.

**- యుగంధర్‌రావు, రైతు, తిప్పారెడ్డిపల్లి, వంగూరు మండలం**

## పొలాల వద్ద పడిగాపులు లేవు..



తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయానికి నిరంతరంగా 24 గంటల పాటు ఉచిత విద్యుత్ సరఫరా అవుతుండటంతో పదేండ్లుగా రెండు పంటలు పుష్కలంగా పండుతున్నాయి. పొలాల వద్ద పడిగాపులు గాసే పరిస్థితి తప్పింది. విద్యుత్ మోటర్లు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయే పరిస్థితిలేదు. నాణ్యమైన విద్యుత్ ఉచితంగా అందుతుండటంతో రైతులం ఎంతో సంతోషంగా ఉన్నాం. మళ్లీ కాంగ్రెస్ వస్తే 10హెచ్‌పీ మోటరన్లు కొనుగోలు చేయాలి. మూడు గంటలే కరెంటు ఇస్తామని చెబుతున్నారు. కానీ 10 హెచ్‌పీ మోటరు కొనుగోలు చేయాలంటే ఆర్థికంగా ఇబ్బందే. మాకు ఇబ్బందులు లేకుండా ఉండాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి.

**-వీరపాగ వెంకటస్వామి, రైతు, నాగులపల్లి, కోడేరు మండలం.**

## రైతుల బాధలు వారికి తెలుసా..?

కాంగ్రెసోళ్లకు ఏవుసం గురించి అవగాహన లేదు. మూడు గంటల కరెంట్‌తో పొలం పారుతుంది, 10 హెచ్‌పీ మోటర్లను బిగించుకోవాలని తలతిక్క మాటాలు మాట్లాడుతుండ్రు. ఫ్యాన్ల కింద, ఏసీల్లో కూసోని మాట్లాడే కాంగ్రెస్ నాయకులకు రైతులు బాధలు తెలుస్తయా? వారు ఎప్పుడైన ఏవుసం చేసిండ్రా ? మూడు గంటల కరెంట్‌తో ఎకర పొలం కూడా తడవదు. కాంగ్రెస్ పాలనలో వారిచ్చిన కరెంట్ కోసం అర్ధరాత్రి పూట కుటుంబాన్ని వదిలి బావుల దగ్గర ఎదురుచూసిన రోజులు ఇంకా మరవలే. లోవోల్టేజీ సమస్యతో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే రోజుల తరబడి పంటలకు నీళ్లు లేక ఎండిపోతుండే. పశువులకు తాగేనీళ్లు దొరక్క అవస్థ పడ్డాం. కేసీఆర్ సార్ ముఖ్యమంత్రి అయ్యినంకా కరెంట్ సమస్యలు సమసిపోయినయి. 24గంటల కరెంట్‌తో ఏవుసంతోపాటు పాడి పరిశ్రమ బాగు పడింది. అన్ని రకాల పంటలు పండించి పైసలు కూడబెట్టుతున్నాం. చాలా ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెసోళ్లు రైతులను ఎందుకు పట్టించుకోలే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు మళ్లీ పాత రోజులు వస్తాయి. రైతులు బతుకులు ఆగం చేసే కాంగ్రెస్ పార్టీ ప్రమాదకరం. రైతుల మేలు కోరే సీఎం కేసీఆర్ సార్‌కే నా ఓటు.

**- కూకుట్ల శ్రీనివాస్, కడ్తాల్ మండలం**

## రేవంత్‌రెడ్డివి ఫాల్తు మాటలు..

కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యవసాయంపై ఏమాత్రం అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు. 3 గంటల కరెంట్ రోజులో ఎప్పుడు ఇస్తాడు, పగలా, రాత్రా అనే డైలమాలో రైతులు పడతారు. 3 హెచ్‌పీ మోటర్ కంటే 10 హెచ్‌పీ మోటర్ చాలా ఎక్కువ కరెంట్ వినియోగిస్తుంది. ఆ 3 గంటల సమయంలో అందరూ ఒకే సమయంలో మోటర్లు ఆన్ చేస్తే ట్రాన్స్‌ఫార్మర్‌లు పేలిపోయే ప్రమాదం ఉంటుంది. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మోటర్లు మార్చాల్సి ఉంటుంది. ఇందుకు మన ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ సిస్టం సపోర్టు చేయదు. 10 హెచ్‌పీ మోటర్ కోసం చిన్న సన్నకారు రైతులు సుమారు రూ. 50 నుంచి లక్ష వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇది వారికి భారమే. రైతులకు 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ, 6హెచ్‌పీ ద్వారా కరెంట్ ఆదా అవుతుంది. అవగాహన లేని వారి మాటలతో రైతులు మోసపోకుండా సరియైన రీతిలో మనకు అందుబాటులో అహర్నిశలు రైతుల కోసం పాటుపడే బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటేనే రైతులకు మేలు జరుగుతుంది.

**- పరశురాం,మోటర్ మెకానిక్, అచ్చంపేట**



## రెండు పంటలు పండించుకుంటున్నాం..



టీపీసీసీ అద్యక్షుడు రేవంత్‌రెడ్డి పేర్కొన్నట్లుగా వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ ఇస్తే ఒక్క మడి కూడా తడువదు. ఈ విషయం రేవంత్‌రెడ్డికి తెలుసా.. నాకున్న ఐదు ఎకరాల భూమిలో వ్యవసాయం చేస్తున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 24గంటల కరెంట్‌తో ఏడాదికి రెండు కార్లు వరి పంటను పండిస్తున్నా. కాంగ్రెసోళ్ల మాటలతో మళ్లీ తిరిగి పాతరోజులు వస్తాయంటేనే భయం కలుగుతుంది. గతంలో కరెంటు ఎప్పుడు వస్తువందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉండేది. కానీ నేడు ఆ పరిస్థితులు లేవు. రైతులకు 24గంటల నాణన్యమైన కరెంటు ఇస్తే 5హెచ్‌పీ మోటర్లతో పంటలు పండించుకుంటున్నాం. రైతులకు మేలు చేసే సీఎం కేసీఆర్‌కే అండగా ఉంటాం. ఆయననే మా ఓటు వేస్తాం.

**- శేఖర్, రైతు, కోడేరు**